రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

కంటోన్మెంట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : రౌడీషీటర్లు ఎలాంటి గొడవలు సృష్టించకుండా ప్రతి ఒక్కరితో స్నేహపూరితంగా వ్యవహరించాలని బేగంపేట ఏసిపి పృథ్వీదర్‌రావ్ సూచించారు. మంగళవారం బోయిన్‌పల్లి పోలీస్టేషన్ ప్రాంగణంలో తిరుమలగిరి, బొల్లారం, బేగంపేట్ పోలీసుస్టేషన్‌ల పరిధిలో ఉన్న రౌడీషీటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. రౌడీషీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, గొడవలు సృష్టించిన, ఎవరినైనా భయభ్రాంతులకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రముగ్ధులను చేసిన సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నాగేశ్వరి డెవలప్పర్స్ ప్రథమ వార్షికోత్సవం, శ్రీ సాయిలలిత మ్యూజిక్ అకాడమి నిర్వహణలో మంగళవారం నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని అలరించింది. ఈ సందర్భంగా ప్రముఖ సంఘసేవకులు, నాగేశ్వరి డెవలప్పర్స్ అధినేతలు ఎస్వీ.కోటేశ్వరరావు, ఎస్.నాగేశ్వరిలను ఈ సందర్భంగా అతిథులుగా హాజరైన స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు హాజరై ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరగాయకుడు ఘంటసాల పాడిన పాటను అదే శైలిలో త్రినాథరావు ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. త్రినాథరావుకు యుగళగీతాలతో గాయనీ లలితారావు, జంటగీతాలలో టి.వి.రావు గళం కలిపారు. కార్యక్రమంలో టీవీ యాంకర్ అనూష, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, పి.సాయిప్రసాద్ పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

ఈ దఫా కాలుష్యం ఎఫెక్టు తక్కువే..

- మార్కెట్‌లోకి పర్యావరణ రహిత బాణసంచా
- భారీ శబ్దాలకు, విపరీతమైన పొగకు చెక్
- సీడ్ క్రాకర్స్ ద్వారా బాణసంచా తయారు



హైదరాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త : ఈ దఫా దీపావళి సందర్భంగా పర్యావరణ రహిత బాణసంచా మార్కెట్లోకి రానున్నాయి. భారీ శబ్దాలు, పొగ, ఉద్గారాలు ఉండవు. ముఖ్యంగా చెవులకు చిల్లులు పడవు, చిచ్చుపెట్టని బుడ్లు, విత్తన టపాసులు, పొగ, ధూళిని తగ్గించే బాణాసంచాతో పాటు విత్తనాలు అమర్చిన సీడ్ క్రాకర్స్ కూడా ఈ దఫా దీపావళి సందర్భంగా కాలుష్యరహిత క్రాకర్స్ రానున్నాయి. బాణసంచా అంటే చెవులు చిల్లులు పడే శబ్దాలు, ఉక్కిరిబిక్కిరి చేసే పొగ ఇవి ఒకప్పటి మాట. కాలంతో పాటే వీటిలోనూ ట్రెండ్ మారడంతో వాతావరణ కాలుష్యాన్ని శబ్దాన్ని తగ్గించే పటాకులు అందుబాటులోకి రానున్నాయి. పండగరోజు బాణసంచా కాల్చే ఆనవాయితీని కొనసాగిస్తూనే ప్రమాదకరమైన కాలుష్య ఉద్గారాలను తగ్గించేలా 'గ్రీన్ క్రాకర్స్' మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి. రాడిష్ రాకేట్, మెంతి బాంబ్, మేరీగోల్డ్ చక్రీ, బేసిల్ బాంబ్, కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కల పేర్లతో వస్తున్నవన్నీ పర్యావరణరహిత టపాసులు. మామూలు పటాకుల్లాగా వీటివల్ల అంత ఎక్కువ కాలుష్యం వెలువడదు. ఇలాంటి విత్తన టపాసులు కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి. వీటిని కాల్చితే వెలుగులు విరజిమ్మడంతో పాటు విత్తనాలు బయటపడతాయి. అవి పేలినచోట మొక్కలు పెరుగుతాయని అంటున్నారు. తయారీదారులు బాణసంచా కాల్చడం వల్ల పర్యావరణానికి భారీగా కాలుష్యపు సెగ తగులుతోంది. మొక్కలను విస్తారంగా పెంచడం వల్ల కొంతవరకైనా నష్టనివారణ చర్యలు చేపట్టవచ్చనే ఉద్దేశ్యంతో టపాసుల తయారీదారులు కొత్తగా సీడ్ క్రాకర్స్‌ను తీసుకువచ్చారు. అలాగే దీపావళికి వినియోగించే సంప్రదాయ బాణసంచా అధిక శబ్దాలతో పాటూ పెద్దఎత్తున కాలుష్యాన్ని వెదజల్లుతుంటాయి. వాతావరణంలో ఒక్కసారిగా పెరిగే వాయు కాలుష్యంతో జనం ఉక్కిరిబిక్కిరవుతుంటారు. ప్రజారోగ్యంపై, పర్యావరణంపై కూడా తీవ్ర ప్రభావితం పడు తోంది. ధూళి కణాలతో రాగి, జింక్, సోడియం, సీసం, మెగ్నీషియం, కాడ్మియం, సల్ఫర్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి కాలుష్య కారకాలు పెరిగిపోతుంటాయి. దీని నివారణకు కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)కు చెందిన 'నీరి' సంస్థ ప్రత్యామ్నాయ ముడిపదార్థాలను ఉపయోగించి గ్రీన్ క్రాకర్స్‌ను అభివృద్ధి చేసింది. వీటి వల్ల కాలుష్యం తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాగా సంప్రదాయ బాణసంచా పేల్చగానే దట్టమైన పొగ, ధూళికణాలు అలుముకుంటాయి. గ్రీన్ క్రాకర్స్ వల్ల అవి 30శాతం తగ్గుతాయి. సల్ఫర్ డైఆక్సైడ్ నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలు 20శాతం తగ్గుతాయి. వీటిలో పొటాషియం నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం వాడకాన్ని బాగా తగ్గిస్తారు. లక్ష్మీబాంబులో 33శాతం అల్యూమినియం, 9శాతం సల్ఫర్, 57శాతం పొటాషియం నైట్రేట్ వినియోగిస్తారు. పేల్చినప్పుడు పరిసరాలు దద్దరిల్లుతాయి. గ్రీన్ కాకర్స్‌లో వాటిని సగానికి తగ్గిస్తారు. అదే విధంగా చిచ్చుబుడ్లు, ఇతరత్ర కాంతిని వెదజల్లే టపాసుల్లో 32.5శాతం అల్యూమినియం పౌడర్, 10 శాతం అల్యూమినియం చిప్స్, 15శాతం సల్ఫర్, 32.5శాతం బేరియం నైట్రేట్, 10 శాతం వీవీసీ ఉంటాయి. గ్రీన్ కాకర్స్‌లో బేరియం నైట్రేట్ వీవీసీనీ అసలు వాడరు. సూక్ష్మధూళికణాలు 20 నుంచి 25 శాతానికి తగ్గిపోతాయి. ఈ సారి దీపావళికి కొత్తగా విత్తన టపాసులు వచ్చాయి. రాకెట్, బాంబ్, చిచ్చుబుడ్డి, భూచక్రం, సెవెన్‌షాట్ కలిసి ఒక బాక్స్‌లో విక్రయిస్తు న్నారు. ఈ టపాసుల్లో విత్తనాలుంటాయి. కాల్చిన అనంతరం వాటిలో నుంచి వెలువడే విత్తనాలు పడినచోట మొక్కలు మొలకెత్తుతుతాయి. అంటే రయ్‌మని దూసుకుపోయే రాకెట్ పడినచోట అందులో ఉండే విత్తనం పడి మొలకెత్తుతుందన్న మాట. అలాగే భూచక్రం, చిచ్చుబుడ్డి వంటి వాటిలో కూడా విత్తనాలను ఉంచుతున్నారు. మంటకు అవి కాలిపోకుండా ఏర్పాటు చేస్తున్నారు. ఈ టపాసుల్ని కాగితాలు, కార్డ్‌బోర్డుతో తయారు చేస్తారు. అవి పూర్తిగా భూమిలో కలిసిపోతాయి. పర్యావరణరహితం కావడంతో బాక్స్ ధర రూ.600వరకు చెబుతున్నారు. టపాసుల తయారీలో పేరొందిన సంస్థలన్నీ గ్రీన్ క్రాకర్స్ తయారు చేస్తున్నాయి. సంప్రదాయ టపాసులతో పోలిస్తే వీటి ధరల్లో పెద్దగా తేడాలేదు.

క్యాబ్ డ్రైవర్లపై.. ఎవరికి ఫిర్యాదు చేయాలి..?

- చుక్కలు చూపిస్తున్న క్యాబ్ డ్రైవర్లు
- రాకుండానే బుకింగ్ క్యాన్సల్ చేస్తున్న వైనం
- అత్యవసర సమయాల్లో తప్పని ఇబ్బందులు
- ఫీక్ అవర్స్‌లో రెట్టింపు ఛార్జీలు వసూలు

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: ఒకప్పుడు అత్యద్భుతమైన సేవలు అందించి ఆకర్షించిన క్యాబ్ సర్వీసులు ఇప్పుడు వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. బుక్ అయ్యాక కాసేపటికి క్యాన్సిల్ చేయడం.. అమాంతంగా చార్జీలు పెంచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయి. ఫిర్యాదులు ఎవరికి చేయాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అటు రవాణాశాఖ, ఇటు ట్రాఫిక్ పోలీసులు ఈ వ్యహారం తమపరిధి లో లేదంటున్నారు. నగరంలోని సంతోష్‌నగర్‌లో నివాసముండే రమేష్ అమీర్‌పేట్‌లో జాబ్ చేస్తున్నాడు.అత్యవసర సమయాన ఇంటినుండి ఆఫీస్‌కు వెళ్లేందుకు క్యాబ్ బుక్ చేశాడు. తీరా బుకింగ్ క్యాబ్‌నుండి ఒక కాల్‌వచ్చింది. సార్ క్యాబబుకింగ్ చేశారా..ఎక్కడకికి వెళ్ళాలి..మీరు క్యాష్ చెల్లిస్తారా.. కార్డు పేమెంటా.. అటూ ప్రశ్నించి కాసేపటికి బుకింగ్ క్యాన్సిల్ చేశా డు. మళ్లీ క్యాబ్ బుక్ చేసినా సమయం ఎక్కువగా పట్టడంతో చేసేదేమిలేక తన మిత్రుడు కారుతీసుకుని వెళ్ళిపోయాడు. ఇది నగరంలోని క్యాబ్‌ల నుండి వినియోగదారులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ఆరంభంలో అదుర్స్ అనిపించిన క్యాబ్ సేవలు ఇప్పుడు నగరవాసులను బెంబలెత్తిస్తున్నాయి. క్యాబ్ సర్వీసులు సరిపడా ఉండటంలేదు. బుకింగ్ అయినా రద్దుచేస్తున్నారు. చాలా సమయం పాటు ఎదురుచూడాల్సి వస్తోంది. ఇక పీక్ అవర్స్ పేరుతో క్యాబ్ బుకింగ్ ఛార్జీలను అమాంతం పెంచేస్తు న్నారు. దీంతో వినియోగదారులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సి వస్తోంది. డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగినా తమకు ప్రోత్సహకాలు,కమీషన్‌లు పెంచలేదని క్యాబ్ డ్రైవర్లు ఆందోళన చేస్తుంటే.. మునపటి మాదిరిగా క్యాబ్‌సేవలు ఉండ టం లేదనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బుకింగ్స్‌లీ జింగ్‌లో తీసుకున్న క్యాబ్‌డ్రైవర్లకే ఎక్కువగా ఇస్తున్నా రని పలువురు పేర్కొంటున్నారు. క్యాబ్‌లతో కష్టాలు వాటిని నడిపించే డ్రైవర్లకే కాదు.. అందులో ప్రయాణించే వారికి కూడా ఎదురవుతున్నాయి. ప్రారంభంలో ఉన్న ప్రోత్సాహకాలు ఇప్పుడు లేవు. డీజిల్ పెట్రోల్ ధరలు పెరిగినా క్యాబ్‌ల యజ మానులకు కమీషన్ పెంచలేదు. రోజుకు 12గంటలకు పైగా పగలు, రాత్రి అనేతేడా లేకుండా బుకి ంగ్స్‌ను అటెండ్ చేస్తున్నా.. కష్టానికి తగ్గ ఫలితం ఉండటం తేదని వాపోతు న్నారు. డ్రైవర్‌గా ఎక్కడ పనిచేసినా నెలకు రూ.15వేలపైగా ఇస్తున్నారు. అలాంటిది సొంతంగా కొనుగోలు చేసుకుని ఓలా,ఉబర్‌లో కారును పెడితే నెల వాయిదాలకే సరిపోతుందని డ్రైవర్లు వాపోతున్నారు. కొందరైతే క్యాబ్ కేటగిరీలోని రిజిస్ట్రేషన్ కార్లను మళ్లీ సొంతవాహనం కేటగిరీలోకి మార్చుకునేందుకు ఆర్టీఏ కార్యాలయాలకు క్యూకడుతున్నారు. ఇక క్యాబ్ సేవలకు అలవాటు పడిన నగర వాసులు క్యాబ్‌లు సమయానికి రావడంలేదు. బుకింగ్ చేసినా తర్వాత క్యాన్సిల్ చేస్తున్నారని వాపోతున్నారు.

ఫిర్యాదు చేసేందుకు వ్యవస్థలేదు.. క్యాబ్‌ల మూలంగా ఎదురవుతున్న ఇబ్బందులను ఫిర్యాదు చేసేందుకు ఓ వ్యవస్థలేదు. రద్దీ సమయాల్లో క్యాబ్ బుకింగ్ ధరలను అమాతం పెంచేస్తున్నారు. వీటిపై ఫిర్యాదు చేసేందుకు ఎవరిని సంప్రదించాలో తెలియదు. ప్రభుత్వ పరంగా ఎవరూ చర్యలు తీసుకోలేని పరిస్థితి. రవాణా అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తమ పని కాదంటున్నారు.క్యాబ్ కంపెనీలకు యాప్‌ద్వారా ఫిర్యాదు చేసినా వారు ఎప్పుడు స్పందిస్తారో తెలియని పరిస్థితి దీంతో చాలామంది కస్టమర్లు క్యాబ్ బుక్ చేసుకుని వెళ్లడానికి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

ఇక నుంచి ఒకేపూట పని చేయనున్న కార్మికులు

ఒకేపూట పనికి మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్ కుమార్ అంగీకరించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న మణికొండ కార్మికులు

నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : మున్సిపల్ కార్మికులు ఇక నుంచి ఒకేపూట పని చేసేందుకు అవకాశం ఇస్తున్నట్లు మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్ కుమార్ ప్రకటించడంతో కార్మికులు సంబూరలు చేసుకున్నారు. పక్కనే ఉన్న నార్సింగి మున్సిపాలిటీలో కార్మికులు ఒకేపూట పని చేస్తున్నట్లు మాకు అవకాశం ఇవ్వాలని అనేక మార్లు మణికొండ మున్సిపల్ కార్మికులు అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. ఇటీవల రెండు రోజులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. దీంతో దిగి వచ్చిన అధికారులు ఒకేపూట పనికి అంగీకరించడంతో కార్మికులంతా సంతోషం వ్యక్తం చేశారు. కమీషనర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ రుద్ర కుమార్ మాట్లాడుతూ కార్మికుల పోరాటం, ఐక్యతతోనే ఈ విజయం దక్కిందన్నారు. ఉద్యమిస్తేనే అధికారులు దిగి వచ్చారని తెలిపారు. కార్మికులకు ఈఎస్.ఐ, పీఎఫ్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

నిబంధనలు పాటించని వారిపై కేసులు

సికింద్రాబాద్ హిల్ స్ట్రీట్‌లో రోప్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న బేగంపేట ట్రాఫిక్ అదనపు డీసీపీ రంగారావు

బేగంపేట అక్టోబరు 18,ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబం ధనలు పాటిం చని వారిపై కేసులు నమోదు చేస్తామని బేగంపేట ట్రాఫిక్ అదనపు డీసీపీ సాలె రంగారావు అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ హిల్‌స్ట్రీట్ వద్ద ఆయన మహంకాళీ ట్రాఫిక్ పోలీసులతో కలిసి రోప్ ఎన్ ఫోర్స్‌మెంట్ కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లఘించిన వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ గంగారెడ్డి మహంకాళి ఇన్స్‌పెక్టర్ నర్సింహా సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మీడియా తోడ్పడాలి : హోంమంత్రి

రవీంద్రభారతి, అక్టోబరు 18 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత రాష్ట్రం అన్నిరంగాల్లో దేశంలోనే నంబరు 1గా దూసుకు వెళుతుందని, ఎన్నో ప్రజాహిత, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజలను అన్నివిధాలా ఆదుకొంటూ ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తుందన్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ రాష్ట్ర సాధనలో ఎంతో కీలకపాత్ర పోషించిన మీడియా తమవంతు బాధ్యతగా రాష్ట్రాభివృద్ధిలో మరింతగా తోడ్పడాలని కోరుతూ ఎంతగానో సహకరిస్తున్న మీడియాను, జర్నలిస్టులను ఆయన అభినందించారు. ప్రాజ్ఞిక ఫౌండేషన్, సీల్‌వెల్ కార్పొరేషన్, కెవిఎల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహ్మూద్‌అలీ విశిష్ట అతిథులు వంశీ రామరాజు, కె.బందయ్యగౌడ్, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, ఎస్ఎం.హుస్సేన్ (ముజీబ్), విక్రమ్, శ్రీనివాసయాదవ్, పురుషోత్తమ్, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, పారిజాత తదితరులతో కలిసి ఎలక్ట్రానిక్ మీడియాలో విశేష సేవలందిస్తున్న 10మంది మహిళా న్యూస్ ప్రెజెంటర్స్‌ను ఘనంగా సత్కరించి సీల్‌వెల్-ప్రాజ్ఞిక-కెవిఎల్ మీడియా ఎక్సలెన్సీ అవార్డులను, టీఎన్జీఓస్ హైదరాబాద్ అధ్యక్షుడు డా. ఎస్ఎం.ముజీబ్‌కు సేవాభూషణ్ అవార్డును ప్రదానం చేశారు. ముందుగా దైవజ్ఞశర్మ బుల్లితెర ప్రతీఒక్కరినీ ఎంతగానో ప్రభావితం చేస్తుందని స్పష్టం చేస్తూ హితలను ఆశీర్వదించి, శుభాశీస్సులు అందించారు. సభకుముందు సీల్‌వెల్-కెవిఎల్ స్వరాంజలి-10 శీర్షికన వర్ధమాన గాయకులచే ఆణిముత్యాల్లాంటి గీతాలను వీనులవిందుగా ఆలపించి ఆహుతులను ఎంతగానో అలరించారు.

ఆ అంగన్‌వాడీకి వెళ్లాలంటే అవస్థలే

ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, చిన్నారులు

అంగన్‌వాడీ ముందు నిలిచి ఉన్న వర్షపు నీరు

బేగంపేట అక్టోబరు 18, ప్రభాతవార్త : గర్భి ణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్ వాడీ,కేంద్రాలకు వెళ్లేందుకు గర్భిణులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి అందే పౌష్టికాహారం విష యంలో ఎలాంటి ఇబ్బందులు లేకపోయినా వెళ్లేందుకు మార్గం సరిగా లేకపోవడంతో వారు నిత్యం అవస్థలు పడుతున్నారు.ఇటీవల కురు స్తున్న వర్షాలకు అంగన్ వాడీ ముందు పెద్ద ఎత్తున నీరు నిల్చి ఉండటంతో గర్భిణులు, చిన్నారులతో పాటు అటు వైపు రాక పోకలు సాగించే నివాసాల వారు కూడా ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి బేగంపేట భగవంతాపూర్ అంగన్ వాడీ కేంద్రం వద్ద నెలకొని ఉంది. ఈ కేంద్రం ముందు లోతట్టుగా ఉండటంతో వర్షం కురిసిన సమయంలో సమీపంలోని వర్షపు నీరంతా ఇక్కడికి చేరి నిలిచి ఉంటుంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ నీరు రోజుల తర బడి నిలిచి ఉండటంతో ఆ నీటిలో పురుగులు అంగన్‌వాడీ సెంటర్‌తో పాటు సమీపంలోని నివాసాలోకి చేరుతుండటం స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారు వాపోతున్నారు. నీటిలోనుంచి వచ్చే పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని, తీవ్ర ఇబ్బందిగా ఉందని మహిళలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

జానపద పోటీలలో ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకి ప్రథమ బహుమతి

విద్యార్థులతో ఉపాధ్యాయులు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 18, ప్రభాతవార్త : జిల్లా స్థాయిలో నిర్వహించిన జానపద పోటీలలో ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 8, 9వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో జానపద నృత్యాల పోటీలను నిర్వహించారు. అయితే అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఎల్లమ్మబండ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని పొందారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నృత్య పోటీలలో గెలుపొందడం ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లమ్మబండ ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ తెలిపారు. మొత్తం 13 పాఠశాలలు పాల్గొనగా అందులో ప్రథమ బహుమతి రావడం సంతోషకరమని అన్నారు.

ముసురుకుంటున్న సీజనల్ వ్యాధులు

డెంగ్యూ లక్షణాలు

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : ప్రజలు

- కూకట్‌పల్లి నాలా నీరు, పరిసరాల అపరిశుభ్రతే కారణం : స్థానికులు

బేగంపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త : రుతుపవనాలు నిష్క్రమించే సమయంలో ప్రారంభమైన వర్షాలు నగరవాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఒక వైపు వర్షాలు, మరో వైపు కూకట్‌పల్లి నాలా నీరు బేగంపేట పరిధిలోని బస్తీల ప్రజలను మంచం బాట పట్టేలా చేసాయి. బేగంపేట బస్తీలలో అధికశాతం జ్వరాలతో వణికి పోతున్నాయి. ప్రతి ఇంట్లో జ్వరాలతో బాధపడుతున్నారు. కొందరు బస్తీ వాసులు స్థానికంగా వైద్యం అందిస్తున్న ఆసుపత్రులను ఆశ్రయిస్తుండగా.. ఆర్థిక స్థోమత కలిగిన కొందరు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించి వైద్యం పొందుతున్నారు. బేగంపేట బస్తీని ఆనుకుని ప్రవహిస్తున్న కూకట్‌పల్లి నాలాను ఆధునీకరించేందుకు ఇటీవల కాలంలో నాలా గోడను తొలగించడంతో నాలాను ఆనుకుని ఉన్న వడ్డెర బస్తీ, బ్రాహ్మణవాడీ లైన్ నెంబర్ 2,5,6,7,9 పెద్ద ఎత్తున నాలా నీరు నిల్చి ఉంటుంది. మాతాజీనగర్ బస్తీకూడా నాలాను ఆనుకొని ఉండటంతో పై బస్తీలలో దోమల ఉధృతి విపరీతంగా ఉంటుంది.పగటి సమయంలోనైనా ఒకే ప్రాంతంలో కొద్దిసేపు నిల్చుని ఉంటే దోమలు విచ్చల విడిగా దాడిచేస్తున్నా యని పై బస్తీలవాసులు ఆరోపిస్తున్నారు. నాలాకు గోడ తొలగిం చడంతో నాలాలోని నీరు నేరుగా బస్తీలలోని నివాసాలలోకి చేరుకుంటుంది. దీంతో ఇళ్లలో నీళ్ల కోసం కట్టిన సంపులలోకి నాలా నీరు యదేచ్ఛగా చేరిపోతుంది. డ్రైనేజీలు పొంగి వ్యర్థాలు రోడ్లపై నిల్చి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయి. రోజుల తరబడి నీరు నిల్వ ఉండే చోట దోమలు, సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది వ్యాధులకు కారకాలుగా మారుతున్నాయి.వ్యాధులు ముసురుకునే వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వైద్యశాఖాధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ పరిస్థితులు అనుకూలించని పరిస్థితుల్లో బస్తీలలో మురుగు నీటి మధ్యనే ప్రజలు జీవనం సాగిస్తున్నారు. బేగంపేట పరిధిలోని వడ్డెర బస్తీ,బ్రాహ్మణవాడీ,ఆర్ ఆర్ గోపాల్ కాంపౌండ్, చికోటి గార్డెన్, మాతాజీ నగర్, శ్యాంలాల్ బిల్డింగ్,ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్, ప్రకాష్‌నగర్, భగవంతాపూర్ బస్తీలలో ప్రతి ఇంట్లో ఇద్దరు కొన్ని ఇళ్లలో కుటుంబం అంతా జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పైబస్తీల్లో కొందరు డెంగ్యూ జ్వరాల బారిన పడి ప్రయివేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన వారు సైతం ఉన్నారు. కొద్ది కాలం క్రితం ఎన్‌బిటి నగర్‌లో ఓ విద్యార్థి డెంగ్యూ బారిన పడి ప్రాణాలు కోల్పోయాడు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు డివిజన్‌లో జ్వర పీడితుల సంఖ్య పెరిగింది.

సాధారణ జ్వరం, జలుబు.. సీజన్ మార్పుతో పెరిగే సూక్ష్మ క్రిముల వల్ల వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. గాలి నీటి ద్వారా మానవ శరీరంలోకి సూక్ష్మ జీవులు ప్రవేశిస్తాయి. వైరస్ రకాన్ని బట్టి జ్వరం ఉంటుంది. జ్వరం మాత్రమే ఉన్నప్పటికీ కొంత మందికి దగ్గు, కీళ్ల నొప్పులు ఉంటాయి. వైరల్ జ్వరం 3 నుంచి 7 రోజుల వరకు ఉంటుంది.

డెంగీ లక్షణాలు.. వైరల్ జ్వరంలా అకస్మాత్తుగా జ్వరం వస్తుంది. తల నొప్పి, ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. ఒక్కోసారి శరీర అంతర్భాగాల్లో రక్తస్రావం కలగడం వల్ల కాళ్లు, చేతులు, ముఖం, వీపు, ఉదర భాగాల చర్మంపై ఎర్రగా కందిపోయి చిన్న మొటిమలు కనిపిస్తాయి. ఒక్కోసారి ప్లేట్‌లెట్స్ తగ్గిపోయి రోగి పరిస్థితి విషమంగా ఉంటుంది. ఈడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటుతో డెంగీ వ్యాప్తి చెందుతుంది. దోమ పగటి పూట కుడుతుంది. దోమ కుట్టినప్పుడు ఒళ్లంతా దద్దుర్లు కనిపిస్తాయి. ఇళ్లలోని కుండీలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, ఎయిర్ కూలర్లు, ఇళ్ల పరిసరాల్లో నిర్లక్ష్యంగా పడవేసిన కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కప్పులు, పగిలిన సీసాలు, పాత టైర్లు వంటి వాటిల్లో చేరిన వర్షపు నీటిలో గుడ్లు పెట్టి ఈడిస్ దోమలు వృద్ధి చెందుతాయి. పైబస్తీలను ఆనుకుని కూకట్‌పల్లి నాలా ప్రవహిస్తుండటంతో ఈ ప్రాంతంలో దోమల ఉధృతి ఎక్కువగా ఉంటుంది.

నాలా పరివాహక బస్తీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి మందులు అందించాలి

బేగంపేట డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి నాలా పరివాహక బస్తీలతో పాటు శ్యాంలాల్ బిల్డింగ్, భగవంతాపూర్ బస్తీలలో వైద్యాధికారులు ఇంటింటి సర్వే నిర్వహించాలని, జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులు అందించడంతో పాటు ఆయా బస్తీలలో దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలు వేగంగా చేపట్టాలని, స్వచ్ఛమైన తాగు నీరు అందించే ఏర్పాట్లు చేయాలని, ప్రజా రోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ చూపాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

కుండపోత వర్షం

జలమయమైన రోడ్లు.. ట్రాఫిక్ అస్తవ్యస్థం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు

హైదరాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త : నగరంలో పలు చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి.కుండపోత వానకు రహదారులు జలమయమయ్యాయి. మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో పలు ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతున వరదనీరు పోటె త్తింది. నగరంలో జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు, బస్తీలు నీటమునిగాయి. కాసేపు దంచికొడుతున్న వాన..కొంచెం గ్యాప్ ఇచ్చి మళ్లీ పడుతోంది. నాలాల్లోకి వరదనీరు పోటెత్తింది. అంబర్‌పేటలో భారీగా కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఉప్పల్ వెంకటేశ్వరస్వామి టెంపుల్ వెళ్లే దారిలో రోడ్డుపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో ప్రయాణికులు ఇబ్బందిప

ఆరోపణలు చేయడం సరైంది కాదు : బానుక మల్లికార్జున్

కంటోన్మెంట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్, బిజెపి నేత జె.రామకృష్ణ హయాంలోనే కంటోన్మెంట్‌లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని బిజెపి సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్‌లు తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో, కంటోన్మెంట్ బోర్డు పరిధిలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక సంక్షేమ కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు ఓర్వలేక నామినేటెడ్ బోర్డు మెంబర్‌పై, బిజెపి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. 6 నెలల్లో 6వ వార్డులో 3 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కాంట్రాక్టర్లు, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది కొరత వల్ల అభివృద్ధి పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. కంటోన్మెంట్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు గురి కాకుండా వారి గుండెలకు బిజెపి భరోసా కల్పిస్తుందన్నారు. అదే విధంగా దళిత బంధు అందని దళితులకు బిజెపి భరోసా ఇస్తుందన్నారు. కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ఆయనపై నిందలు మోపడం సరైందికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన టీ.పి.టి, బకాయిలు, సర్వీస్ ఛార్జీలు రావడం లేదన్నారు. మాజీ బోర్డు సభ్యులకు దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు శ్రీకాంత్, విజయానంద్, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బానుక మల్లికార్జున్

కబ్జాకు గురికాకుండా పార్కు ఏర్పాటుకు కృషి : లావణ్య

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్‌లోగల కమలానగర్‌లోని మూడు ఎకరాల భూమి ఎప్పటికి కబ్జాకు గురికాకుండా శాశ్వతంగా ఉండేందుకు ఒక పార్కును నిర్మించాలని డివిజన్ కార్పోరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ద్వారా సిఎం కెసిఆర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకువెళతానని పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. మంగళవారం నాడిక్కడ ఆమె మీడియాతో మాట్లాడుతూ మూడు ఎకరాల భూమి కబ్జాకు గురవుతున్నదని స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురాగానే జిహెచ్ఎంసి అధికారులకు, ఎంఆర్‌ఓకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అక్కడ కబ్జాదారులు జెసిపితో పనులు చేపడుతున్నారని ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఎంఆర్ఓ జెసిపిని మంగళవారం సిజ్ చేయడం జరిగిందని తెలిపారు. అక్కడ పార్కు ఏర్పాటు చేస్తే ఏలాంటి ఇబ్బందులు ఉండవని, స్థలం కబ్జాకు గురికాకుండా ఉంటుందని, పార్కు స్థానిక ప్రజలైన కృష్ణానగర్, తులసిరామ్‌నగర్, గంగానగర్ తదితర ప్రాంతాల వాసులకు పార్కు అనువుగా ఉంటుందని అహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందన్నారు.

మాట్లాడుతున్న దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య

నాంపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త : నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలోని నేచర్‌క్యూర్ హాస్పిటల్ బేగంపేట రైల్వేస్టేషన్ల మధ్య కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలుకిందపడి ఒక గుర్తుతెలియని యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన దుర్ఘటన మంగళవారం తెల్లవారుఝామున చోటుచేసుకుంది. జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం...నేచర్‌క్యూర్ హాస్పిటల్ బేగంపేట రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్లు నంబరు 178/18-22 వద్ద డౌన్‌లైన్ పట్టాల మధ్య ఒక గుర్తుతెలియని యువకుడు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలుకిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు వయస్సు 40-45 సంవత్సరాలు. ఎత్తు 5.6 అడుగులు. నల్లజుట్టు, కోలముఖం. మెడకు ఎడమవైపు పుట్టుమచ్చ, కుడిచేతిమీద, చాతీ కుడివైపు హనుమంతుడి పచ్చబొట్టు ఉంది. మృతుడు నీలంచారలున్న తెల్ల రంగు ఫుల్‌షర్టు, నల్లరంగు ప్యాంటు, చాకొలేట్‌రంగు హాఫ్‌బనియర్ ఉన్నాడు. మృతుడు శవాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచినట్లు మురళీకృష్ణ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు నాంపల్లి జీఆర్‌పి పోలీసుస్టేషన్ నంబరు 040-23202238, ఇన్‌స్పెక్టర్ 9440627515 లేదా హెడ్‌కానిస్టేబుల్ మురళీకృష్ణ మొబైల్ నంబరు 9866357238 లో సంప్రదించొచ్చని తెలిపారు.

ఉప ఎన్నిక తర్వాత ముదిరాజ్‌ల కల సాకారం కాబోతుంది

మత్సకార సమన్వయ కమిటీ సభ్యులు గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త : సుప్రీంకోర్టుకు అందించిన ప్రతిపాదనల్లో ముదిరాజ్‌లను బిసి ఏలోకి మార్చాలన్నది తమ మొదటి ప్రాధాన్య తనని తెలంగాణ సర్కారు చెప్పడం చారిత్రాత్మ కమని ఉప ఎన్నిక తర్వాత ఆకలసాకారమై రాష్ట్రంలోని 52లక్షల ముదిరాజ్ భవిష్యత్‌ను ప్రభావితం చేస్తుందన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు, మత్సకార సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఈనెల 11న సుప్రీంకోర్టు ప్రతిష్టాత్మకమైన తీర్పును ఇచ్చిందని, ముదిరాజ్‌లను బిసిడి నుంచి బిసిఏలో మార్చేందుకు బిసి కమిషన్, ప్రభుత్వం నివేదికలు తయారు చేయాలని కోరిందని తెలిపారు. గడిచిన 52సంవత్సరాల తర్వాత ముదిరాజ్‌లను సానుకూలమైన తీర్పు వచ్చిందని, అది తెలంగాణ ప్రభుత్వం చూపిన చొరవతోనే సాధ్యమైందన్నారు. మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో ముదిరాజ్‌లు టిఆర్ఎస్ వెన్నంటి ఉంటారని..మునుగోడులోని గట్టుప్పల్‌తోపాటు ఏడు మండలాల్లో 35 వేల ముదిరాజ్ ఓట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈసమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బల్ల సత్తయ్య ముదిరాజ్, రాష్ట్ర సమన్వయ కర్త బొక్క శ్రీనివాస్, నాయకులు దమ్మిగారి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీను ముదిరాజ్

ఫుట్‌పాత్ నిర్మాణాపనులు ప్రారంభం

సంజీవరెడ్డినగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : సనత్‌నగర్ డివిజన్ అల్లావుద్దీన్ కోటిలో మంగళవారం ఫుట్‌పాత్ నిర్మాణాన్ని స్థానిక కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు. త్వరగా పనులు పూర్తి చేసి ఫుట్‌పాత్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతన్‌నగర్ అల్లావుద్దీన్ కోఠి మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ రఫీక్, జనరల్ సెక్రటరీ ఫాసిల్, కలిల్‌బేగ్, షబానా, రాజేష్ ముదిరాజ్, పురుషోత్తం, షేక్ అజీజ్, పుష్ప లత, పద్మ పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నదీ పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త : చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో మోహన్ ట్రస్ట్ నిర్వహణలో భారతీయ అష్టాదశ మహా పుణ్యనదీవైభవం పేరుతో విభిన్న రంగాలకు చెందిన 18 మంది విశిష్ట వ్యక్తులకు నదీ పురస్కారాలు అందించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత పిఎంకె.గాంధీ, సుశీల్‌కుమార్ వివరించారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 20న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో శ్రీవైష్ణవ ప్రముఖులు, పరమహంస పరివ్రాజకులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి కరకమలములచే చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్, సినీనటుడు సాయికుమార్, ఇస్రోశాస్త్రవేత్త శాంతిశ్రీ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశంతో పాటు మరికొంత మందికి దేశంలోని 18 పుణ్యనదులని స్మరిస్తూ దేశ వైవిధ్య సంస్కృతి ఐక్యతకు ప్రతీకలు ఈ నదులు అని, ఈ నదుల ప్రాధాన్యతను తెలిపే కార్యక్రమం ఇప్పటివరకు ఎవరూ చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేదలకు బియ్యం పంపిణీ కూడా జరుగుతుందని, అనంతరం ప్రముఖ గాయనీ గాయకులు సురేఖ, శరత్‌చంద్రలచే భక్తిగీత గానలహరి కార్యక్రమం ఉంటుందని వివరించారు.

క్రికెటర్ అజహారుద్దీన్‌కు పితృ వియోగం

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త : భారతమాజీ కెప్టెన్, హెచ్‌సిఏ అధ్యక్షులు మహమ్మద్ అజారుద్దీన్‌కు పితృవియోగం జరిగింది. అజారుద్దీన్ తండ్రి మహమ్మద్ యుసుఫ్ గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం కన్నుమూశారు.బుధవారం బంజారాహిల్స్‌లోని మసీద్ ఇ బాకీ జోహార్ నమాజ్ ఇ జనాజా అనంతరం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయం : జంపన ప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : కంటోన్మెంట్ బోర్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజా మన్ననలను పొందుతున్న సిఈఓ అజిత్ రెడ్డిని, ఎంతో మంది అభినందించారని, ఇక్కడినుంచి బదిలీ చేయడం బాధకరమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా విపత్కర సమయాల్లో బొల్లారం జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించారన్నారు. అదే విధంగా బాలంరాయిలో మహావీర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల వైద్య నిపుణుల చే ఆసుపత్రిని నెలకోల్పారన్నారు. కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి అజిత్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రెండు ఎసార్లు కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డులు తీసుకున్నారన్నారు. అటువంటి ఎసిఈఓను అకస్మికంగా బదిలీ చేయడంతో ప్రజలకు బాధకరంగా ఉందన్నారు. అటు వంటి వ్యక్తి మరో 6 నెలల పాపటు వుంటే పెండింగ్ పనులు పూర్తి అయ్యేవి అన్నారు.

స్త్రీవాద రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి

చిక్కడపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త : తెలుగు సాహిత్యంలో మహిళాభ్యుదయానికి ప్రగతిశీల భావాలతో రచనలు చేసిన తొలితరం వారిలో అబ్బూరి ఛాయాదేవవి అగ్రగణ్యులని రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త పేర్కొన్నారు. ఎందరో మహానుభావులు మధుస్మృతులు కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన సుప్రసిద్ధ కవయిత్రి అబ్బూరి ఛాయాదేవి జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ ఛాయాదేవి రచనలలో స్త్రీవాదం ఎక్కువ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలింసెన్సార్‌బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు, వైఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత వైఎస్ఆర్.మూర్తి, శ్రీమణి తదితరులు పాల్గొన్నారు.

నివాకులు అర్పిస్తున్న కొల్లేటి దామోదర్‌గుప్త

20న టిసిఈఐ 'స్త్రీశక్తి అవార్డ్సు2022' ప్రదానం

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త : తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ, మానేపల్లి స్త్రీ శక్తి అవార్డ్సును అక్టోబర్ 20న ప్రధానం చేయనున్నట్లు టిసిఈఐ తెలిపింది. ఈమేరకు మంగళవారం పంజాగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ సినియర్ పోలీసు అధికారి తేజ్‌దీప్ కౌర్ నలుగురు స్త్రీశక్తి అవార్డు గ్రహీతలను ప్రకటించారు. వీరిలో ఒకరు డాక్టర్ మీనాక్షి అనంతరామ్, రెండవ వ్యక్తి కరీంనగర్ జిల్లా వావిరాలకు చెందిన గైనకాలజిస్టు నోముల హేమలత, మూడవ వ్యక్తి జనగాంకు చెందిన స్వయం సహాయక బృందం సభ్యురాలు సత్యలక్ష్మీ, నాల్గొవ వ్యక్తి కోచ్‌లైఫ్ ఏసియా వ్యవస్థాపకురాలు శాంతాసిన్హాగా తెలిపారు. అక్టోబర్ 20న సాయంత్రం హైటెక్స్‌లో జరిగే కార్యక్రమంలో ఈఅవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మురళీకృష్ణ, శిప్రాగాంధీ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను చేపట్టాలి

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : జాంబాగ్ డివిజన్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికపైన చేపట్టాలని గోషామహల్ నియోజకవర్గం జిహెచ్ఎంసి సర్కిల్ 14 డిప్యూటి కమీషనర్ డి.డి నాయక్‌ను కలిసి టిఆర్ఎస్ నాయకులు మీసాలక్రాంతి విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అనిల్, సాయిబాబా, దశరథ్, సుధాకర్, నర్సింగ్, శివ, రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గౌడకులస్తులను అణిచివేసిన టిఆర్ఎస్‌ను ఓడించాలి

- మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త : గౌడకులస్తును అన్నిరంగాల్లో అనిచివేస్తున్న టిఆర్ఎస్‌పార్టీని మునుగోడులో ఓడించాలని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చి గౌడకులానికి ఇచ్చిన భవనం పనులు ప్రారంభించకుండా అడ్డుకుంటూ భవనానికి 5కోట్లు కేటాయించినా ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. అలాగే మరో పక్క ప్రమాద భీమా చెల్లించకుండా 164జీవోను తెచ్చి ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే ఆజీవోను రద్దు చేసి మెడికల్ నిబంధనలు పూర్తిగా తొలగించి రైతుభీమాలాగా వర్తింపజేయాలని కోరారు. అలాగే పాపన్న పేరు జనగామ జిల్లాకు పెట్టాలని వేడుకుంటున్నా కనీసస్పందన రావడం లేదని మండిపడ్డారు. అంతేకాకుండా నీరా ప్రాజెక్టు పేరిట కాలయాపన చేస్తూ గీతకార్మికులకు అన్ని రంగాల్లో మొండిచేయి చూపడమే కాకుండా మునుగోడు ఎన్నికల్లో గౌడ కులస్తులు ఉన్నప్పటికీ టికెట్ కేటాయించకుండా అవమానాలకు గురిచేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో ఈ సమావేశంలో జాతీయ సెక్రటరీ రాగుల సిద్దిరాములుగౌడ్ కోశాధికారి ఏవి బాలేషం గౌడ్, ప్రధాన కార్యదర్శి కేసరి ఆంజనేయులు, అనంతుల రమేష్ గౌడ్, అరెల్లి మల్లగౌడ్, బాలసాని నారాయణగౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నర్సాగౌడ్

గురజాడ, గుర్రం వట్టికోట సాహిత్యం విశ్వజనీనం

- ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త : తెలుగుజాతి నిత్యం స్మరించుకోదగ్గ మహనీయులు గురజాడ అప్పారావు, గుర్రం జాషువా, వట్టికోట ఆళ్వార్ స్వామి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆ చార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో తెలుగు భాషా చైతన్య సమితి, తెలంగాణ రచయితల సంఘం, అక్షరకౌముది, పాలడుగు కళాపీఠ్ సంయుక్త ఆధ్వర్యంలో గురజాడ, ఆళ్వార్‌స్వామి, జాషువాల జయంతి సభ నిర్వాహక సంస్థ అధినేత బడేసాబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గురజాడ ఉత్తరాంధ్ర, జాషువా గుంటూరు, ఆళ్వార్‌స్వామి తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారైనా వారి సాహిత్యం విశ్వజనీనం, నిత్యనూతనమన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య ఎస్వీ.రామారావు గురజాడ సాహిత్యంపై, కవి డాక్టర్ నాళేశ్వరం శంకరం ఆళ్వార్‌స్వామి సాహిత్యంపై ఆచార్య ఇనాక్ జాషువా సాహిత్యంపై ప్రసంగించారు. విమర్శకులు రామకృష్ణ, చంద్రమౌళి, సరోజినిదేవి, చంద్రప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న కొలకలూరి ఇనాక్

చెక్కు అంజేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్‌తో మేలు

- మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : పేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ఏటా లక్షలాది మంది సిఎం రిలీఫ్ ఫండ్‌తో ప్రయోజనం పొందుతున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు పెన్షన్‌లైన్‌కు చెందిన కుమార్, ఇఫ్‌కార్, నాగమణి, సోనం, శశిరేఖ, వాకర్ బేగంలకు మెరుగైన వైద్యం కోసం మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం మర్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, అతీక్, కుమార్, అనీల్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజి సమస్యను త్వరగా పూర్తి చేయాలి

- మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : డ్రైనేజి సమస్యలను ఎప్పటికప్పుడు త్వరగా పూర్తి చేయాలని మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి పేర్కొన్నారు. మంగళవారం వెంకటేశ్వర టెంపుల్ లైన్‌లో ఉన్న బస్తీ వాసులు ఎన్నో రోజుల నుంచి పనిచేయని బోర్ గురించి అలాగే పొల్యూషన్ వాటర్ గురించి మాజీ కార్పోరేటర్ శేషుకుమారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన శేషుకుమారి సంబంధిత అధికారులతో మాట్లాడి పొల్యూషన్ వాటర్ సప్లైని బాగు చేయించే పనిని చేపట్టారు. డ్రైనేజి లైన్లను పొంగిపోతున్నాయని మ్యాన్‌హోల్ అన్ని రిపేర్ చేయాలని వాటర్ వర్క్స్ జిఎం హరిశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూతురు నరసింహా, యాదగిరిగౌడ్, ప్రభుగౌడ్, కె.రవి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

బేగంబజార్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : గోషామహాల్ నియోజకవర్గంలో మెరుగైన పారిశుద్ధ్య పనులను చేపట్టాలని మెడికల్ అధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డికి గోషామహాల్ నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ కోరారు. మంగళవారం జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలల్లో మెడికల్ అధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డితో కలసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యపనులను చేపట్టాలన్నారు. పాదయాత్రలో టిఆర్ఎస్ నాయకులు నంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

గోషామహల్‌లో అలయ్ బలయ్

గోషామహల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : గోషామహల్ నియోజకవర్గం జర్నలిస్ట్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో అలయ్, బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌అకడామీ చైర్మన్ అల్లంనారాయణ, సమాచారశాఖ కమీషనర్ కట్టశేఖర్‌రెడ్డి, ఎసిపిలు వెంకట్‌రెడ్డి, దేవేందర్, కార్పొరేటర్లు గొంటి శంకర్‌యాదవ్, డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా, లాల్‌సింగ్, మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్, మాజీకార్పోరేటర్లు రామచంద్రరాజు, ముఖేష్‌సింగ్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, గోవింద్‌రాథి, టిఎన్‌జిఒ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ, ఎం.కృష్ణాయాదవ్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్, ముత్యాలగోవిందర్‌రాజులతోపాటు సీనియర్ పాత్రికేయులు జె.రమేష్, బి.రఘువీర్, జి.రమేష్, నరేందర్, రామచందర్, చంద్రశేఖర్, సోమయ్య శాలువ కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో గోషామహల్ నియోజకవర్గం జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు సుబాష్‌కృష్ణ, వీరేష్, సతీష్, నర్సింహ్మా, ఖాజా, శ్రీధర్, నర్సింహ్మా, వెంకటయ్య, సుధీర్‌రెడ్డి వందలాదిమంది పాల్గొన్నారు.

సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఇటి నర్సింహ్మా ఎన్నిక పట్ల హర్షం

సైఫాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త : సిపిఐ జాతీయ సమితి సభ్యుడిగా హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మా ఎన్నిక కావడం పట్ల పలువురు నగర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలో జరుగుతున్న సిపిఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా ఈ ఎన్నిక జరిగింది. హైదరాబాద్ జిల్లాలో సిపిఐ పటిష్టత కోసం ఇ.టి.నర్సింహ్మా ఎంతో కృషి చేశారని, రాబోయే రోజుల్లో మరింతగా కృషి చేసి పార్టీ పటిష్టతకు పాటుపడతారని, ఆయనకు మద్దతుగా తాముంటామని జిల్లా కార్యవర్గ సభ్యులు రుద్రాక్ష మల్లేష్, నేర్లకంటి శ్రీకాంత్, కమతం యాదగిరి తదితరులు చెప్పారు.

ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీకి సన్మానం

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : నగరంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ హోంశాఖమంత్రి మహముద్‌అలీ, మాజీ గ్రంథాయల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం ముజీబ్‌హుస్సేనీ శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ సన్మానిస్తున్న దృశ్యం

తెలంగాణ హైకోర్టు ఏజీపీగా విశ్వేశ్వరరావు నియామకం

చిక్కడపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త : తెలంగాణ హైకోర్టు సహాయ ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ)గా ఎ.విశ్వేశ్వరరావును నియమిస్తూ అడ్వకేట్ జనరల్ బండ శివానందప్రసాద్ ఉత్తర్వులను జారీ చేశారు. ఏజీపీగా హోంశాఖ బాధ్యతలను ఆయనకు అప్పగించింది. హైకోర్టులో గత కొన్ని దశాబ్దాలుగా న్యాయవాదిగా పనిచేస్తున్న విశ్వేశ్వరరావు సేవలను, క్రమశిక్షణను గుర్తించి ప్రభుత్వం ఏజీపీగా నియామకం చేసింది. న్యాయవాదిగా 8 సంవత్సరాలుగా పనిచేస్తూ, హైకోర్టులో 7 ఏళ్ళుగా న్యాయవాదిగా విశేషం గా సేవలందిస్తున్నారు. కెవిఆర్ రెడ్డి కళాశాల లో న్యాయవిద్యను అభ్యసించిన ఆయన అనతి కాలంలోనే న్యాయవాదిగా ఉత్తమ సేవలను అందించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వం తనకు ఇచ్చిన అవకాశాన్ని నియమ నిబంధనలకు అనుగుణంగా సేవలను అందిస్తానని అన్నారు. ఈ సం

సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ సంఘం వారధిగా నిలవాలి

బోరబండ సైట్ 3లో సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త : అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ సంఘం వారధిగా నిలవాలని జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 3 సంక్షేమ సంఘం కార్యాలయూన్ని ఎమ్మేల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరబండ ప్రాంతంలోని హౌసింగ్ కోఆపరేటివ్ సోసైటీ చెందిన ధర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తగిన విధంగా కృషిచేస్తామన్నారు. అదేవిధంగా సైట్ 1, సైట్ 2, సైట్ 3, సైట్ 4 ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సైట్ 3సంక్షేమ సంఘం కార్యాలయం నిర్మాణం కోసం గతకొంత కాలంగా తమ దృష్టికి తీసుకువచ్చారని తాను పూర్తిగా మద్దతు ఇచ్చి కార్యాలయం నిర్మించేందుకు సహకరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణమోహన్, ఇన్‌చార్జ్ సయ్యద్ సిరాజ్, కోఆర్డినేటర్ విజయసింహారెడ్డి, కాలనీ చైర్మన్ సయ్యద్ ముఖరం, అధ్యక్షులు ఎమ్‌డిగౌస్, కో చైర్మన్ సునీల్, ప్రధానకార్యదర్శి ఆర్ తిరుపతయ్య, కోశాదికారి బి ప్రవీణ్, సంయుక్త కోశాదికారి జావేద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో సౌకర్యాలను కల్పించాలి

రామారావునగర్ హిందు స్మశాన వాటిక సమస్యలపై జరిగిన సమావేశంలో పాల్గొన్న చైర్మన్ నాగుల సత్యం

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త : రామారావునగర్‌లోని హిందు స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించుకునే విధంగా కృషిచేయడం జరుగుతుందని హిందు స్మశాన వాటిక కమిటి చైర్మన్ నాగుల సత్యం అన్నారు. మంగళవారం రామారావునగర్‌లో కమిటి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తొందరలో దీపావళి పండుగ రానున్ననదని చనిపోయిన వారి తల్లిదండ్రుల ఆత్మకు శాంతి చేకూరేలా దీపావళి రోజు రాత్రి స్మశాన వాటికలో పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అయితే అక్కడ తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా లైట్లు ఏర్పాట్లు చేయడం, గడ్డి తొలగించడం పెయింటింగ్ వేయడం, నీళ్ళు సౌకర్యం కల్పించే విధంగా నిర్ణయించారు. వీటి విషయమై స్థానిక ఎమ్మేల్యే మాదవరం కృష్ణారావు, స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్, దృష్టికి తీసుకువెళ్ళి వారి సహకారంతో శాశ్వత అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా రోడ్లు, దహన వాటికలు స్థంభాలు, వీధిదీపాలు, చుట్టు ప్రహరి గోడ, స్నానాల గది, హాస్టికలు భద్ర పరిచే గది, కార్యాలయం ఏర్పాటు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కమిటి అధ్యక్షులు బి నర్సింహ, సలహాదారులు బోడ నర్సింగరావు, సభ్యులు మాదవచారి, చెల్లయ్య, బైక్‌రమేష్, ఆవుల సంజీవ, బోడ శ్రీనువాస్, యాదయ్య, రవి, రామకృష్ణ, చంద్రమౌళి, హరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో సమస్యలు కోకొల్లలు

వండుతున్న అన్నాన్ని పరిశీలిస్తున్న యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 18, ప్రభాత వార్త : వివేకానందనగర్ డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జీ గజ్జల యోగానంద్ ధ్వజమెత్తారు. మంగళవారం వివేకానందనగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్ రిక్షాపుల్లర్స్ కాలనీ ప్రగతినగర్, దీన బంధు కాలనీ తదితర ప్రాంతాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను అంగన్వాడి కేంద్రాలను ఆయన సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గజ్జల యోగానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారుతున్నాయన్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. మౌలికసదుపాయాలు లేకపోవడంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు తల్లిదండ్రులు పంపించాలంటే ఆందోళన చెందే పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్‌రెడ్డి, నర్సిండ్, విద్యకల్పన, ఏకాంత్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, శ్రీలత, సంధ్య పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటా

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 18, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిజెపి నాయకులకు కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటామని శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జీ గజ్జల యోగానంద్ పేర్కొన్నారు. వివేకానందనగర్ డివిజన్‌లోని ప్రగతినగర్‌లో నివాసం ఉంటున్న బిజెపి మహిలా మోర్చా జనరల్ సెక్రటరీ శైలజ వెంకట్‌రావు నివాసానికి మంగళవారం గజ్జల యోగానంద్ వెళ్ళి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, నర్సింగ్, విద్యకల్పన, ఏకాంత్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, శ్రీలత, సంధ్య, గణేష్‌గౌడ్, అశోక్, రాజురెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బీజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతబస్తీ లాల్‌దర్వాజ మోడ్ వద్ద సదర్ సమ్మేళనం

సమావేశంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ పాతనగరం ప్రతినిధులు ఎస్.వి.గోపీనాథ్ యాదవ్,శైలేందర్ యాదవ్, ముకేష్ యాదవ్ తదితరులు

చార్మినార్, అక్టోబరు 18 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ లాల్‌దర్వాజ చౌరస్తా వద్ద ఈ నెల 26వ తేదీన అఖిల భారత యాదవ మహాసభ పాతనగరం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనంను నిర్వహించనున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ పాతనగరం ప్రతి నిధులు గోపీనాథ్ యాదవ్ తెలి పారు. పాతబస్తీలోని హరిబౌలిలో మంగళవారం సదర్ సమ్మేళనంపై జరిగిన సమావేశంలో ప్రతి నిధులు గోపీనాథ్ యాదవ్ శైలేందర్ యాదవ్, ముకేష్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.వి. గోపీనాథ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ సదర్ సమ్మేళనాన్ని వైభవంగా జరుపుతున్నామని,రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు.పోతర్ల రమేష్ యాదవ్,సుమన్ యాదవ్, ప్రణయ్ యాదవ్, రాఘ వేందర్ యాదవ్, రవి యాదవ్, మల్లేష్ యాదవ్, అఖిల్ యాదవ్, సాయి పటేల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పేద పెళ్లీడు ఆడపిల్లలకు వరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

సరూర్‌నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: పేదింటి పెళ్లీడు ఆడపిల్లలకు వరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలని మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాల యంలో 8వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్ కీసర హరి నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మేయర్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ నాయకులు దీప్‌లాల్ చౌహాన్,సిద్దాల అంజయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.784 of 2019

Between:-Life Insurance Corporation of India having Divisional Office situated at Jeevan Prakash, rep. by its Sr. Divisional Manager.
Plaintiff
AND
D.Jayaprakash Defendant

NOTICE

To,
D.Jayaprakash,R/o.H.no:15-54/1,Road no:5,Srikrishna Nagar colony,Dilsukhnagar,Hyderabad-60.
Whereas the plaintiff has instituted a suit against you for recovery of money, you are hereby summoned to appear in this court in person or by a pleader, duly instructed and able to answer all material questions relating to the suit of who shall be accompanied by some person able to answer all such question on the **8/11/2022 at 10.30 "O'clock** in the forenoon to answer the claim, and you are directed to produced on that day all the documents upon which you intend to rely in support of you defense.
Take notice that in default of your appearance on the day before mentioned the above case will be heard and determined in you absence as per law.
// by order of the court //
M/s.HARI RAO LAKKARAJU
ADVOCATE
OFF: FLAT NO: 103, KRANTHI TOWERS, BARKATHPURA, HYDERABD.27.
Counsel for Plaintiffs

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
టెండర్ నెం. మరియు తేదీ: 25/DB/EE/GJRM/సర్కిల్-26/GHMC/2022-23, తేదీ: 18.10.2022
పని పేరు: ఘాట్ పూజ కోసం సౌకర్యాల ఏర్పాటు, అంచనా విలువ: రూ. 2.47 లక్షలు, ప్రారంభ తేది మరియు సమయము: 19.10.2022న మ.3.00 గం.లు, బిడ్‌ల స్వీకరణకు చివరి తేది మరియు సమయము: 22.10.2022న సా.3.30 గం.లు, EE పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గాజులరామారం, సర్కిల్-26, GHMC, 7995077953 (HD). మరిన్ని వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in ను చూడగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గాజులరామారం సర్కిల్, GHMC
DIPR.No.7953-PP/CL/Advt/1/2022-23, తేది: 18.10.2022

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్.ఇ ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.23/EE-7/EIC-2/GHMC/2022-23. పనిపేరు: మ.నం.1 నుండి 3నం.లు. అంచనావిలువ (రూ.లక్షల్లో): రూ. 9.73 లక్షలు. టిండర్స్పీకరణకు ప్రారంభ తేదీ/సమయం తేదీ మరియు సమయము డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 18.10.2022న సా.4.00గం.లు. బిడ్‌ల స్వీకరణకు చివరి తేదీ: 21.10.2022న సా.4.00గం.లు. అధికారి పేరు మరియు చిరునామా, నెట్ నెం: శ్రీ జి.రాములు EE, సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, మహర్షి గౌడ్, రరాల్ జంగ్ కాంప్లెక్స్,సంతోష్‌నగర్, హైదరాబాద్ ఫోన్ నెం.9381673271. మరిన్ని వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in ను చూడగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్,హైదరాబాద్ మహానగరపాలక సంస్థ.
DIPR.No.7965-PP/CL/Advt/1/2022-23 తేదీ: 18.10.2022

ఆడపిల్లల వివాహానికి కల్యాణ లక్ష్మి పథకం ఎంతో మేలు : సాయన్న

కల్యాణ లక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: ఆడపిల్లల వివాహానికి వారి తల్లిదండ్రులకు భారం పడకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. సికింద్రాబాద్ మండలం పరిధిలోని 24 మంది లబ్ధిదారులకు మంజూరైన 20 షాదీముబారక్, 4 కల్యాణలక్ష్మీ చెక్కులను మంగళవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, తేజ్‌పాల్, బత్తుల నారాయణ, మురళీ యాదవ్, సదానంద్ గౌడ్, సంతోష్ యాదవ్, నాగినేని సరిత, భాస్కర్ ముదిరాజ్, నరేశ్ పాల్గొన్నారు.

గొందళి కులస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి : అధ్యక్షులు ఏకనాథ్ దున్గే

ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఏకనాథ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంతంలో గొందళి కులస్తులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గొందళి కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ అధ్యక్షులు ఏకనాథ్ దున్గే పేర్కొన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్‌లో గొందళి కులస్తుల ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఏకనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గొందళి కులస్తులు రోజువారి కూలీలుగా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్న ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గొందళి సమాజ్ నాయకులు యు.సందీప్ రావు, జి.దత్తు, పి.సంజయ్, డి.ఆశోక్, డి.తిలక్, జి.అంబదాస్, జి.దత్తు, జి.దీపక్, జి.అనిల్, నాగేష్ పాల్గొన్నారు.

ఓటర్ కార్డులకు ఆధార్ కార్డులను అనుసంధానం చేసుకోవాలి : ఫల్గుణ్ కుమార్

మణికొండ మున్సిపల్‌లో ఓటర్ కార్డుకు ఆధార్, ఫోన్ నెంబర్లను అనుసంధానం చేయాలని సూచిస్తున్న కమిషనర్ ఫల్గుణ్ కుమార్

నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : 18.ఏళ్ల పైబడ్డ ప్రతీ ఒక్కరూ తమ ఓటరు కార్డుకు ఆధార్, ఫోన్ నెంబర్లను అనుసంధానం చేసుకోవాలి మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీలో భూత్‌లెవల్ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫల్గుణ్ కుమార్ మాట్లాడుతూ ఒక మనిషి ఒకే ఓటు వేసేలా ఎన్నికల కమీషన్ పకడ్బంధీ చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే ఓటరు కార్డుకు ఆధార్ కార్డును అనుసంధానం చేస్తుందన్నారు. మీ ఇళ్లకు వచ్చే భూత్‌లెవల్ అధికారులకు ప్రజలంతా స్వచ్ఛందంతా సహకరించాలని సూచించారు. ఈ విధానం అమలయితే దొంగ ఓట్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోతుం దని, ఫలితంగా రాజ్యాంగం సూచించిన విధంగా ప్రజాస్వామ్యం బతుకు తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియనే ముఖ్యమైందని, ఈ ప్రక్రియలో అవతకతవకలకు చోటు లేకుండా ఎన్నికల కమిషన్ తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని పౌరులుగా మనమంతా ఆహ్వానించాలని ఫల్గుణ్ కుమార్ తెలిపారు.

బిడిఎల్ డ్రైవర్ అదృశ్యం

సరూర్‌నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: కేంద్ర రక్షణ పరిశోధన సంస్థ బిడిఎల్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్న ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మీర్‌పేట్ వినాయకనగర్ కాలనీకి చెందిన పల్లె సురేష్ (42) బిడిఎల్‌లో డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. అయితే ఇతని భార్యా పిల్లలు స్వగ్రామానికి వెళ్ళి వచ్చే సరికి కనిపించకుండాపోయాడు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SHAIKH SAWKAT ALI, R/O.22-4-351/1, KOTLA ALIJAH, HYD-02, T.S, CHANGED MY NAME AS SHAIK SHOUKAT ALI S/O.SHAIK NIYAMATH ALI.

★ I, SHAIKH MOHAMMAD ALI, R/O.22-4-351/1, KOTLA ALIJAH, HYD-02, T.S, CHANGED MY NAME AS SHAIK MOHAMMED ALI S/O.SHAIK SHOUKAT ALI.

★ I, NATIRA BEGAM, R/O.22-4-351/1, KOTLA ALIJAH, HYD-02, T.S, CHANGED MY NAME AS NAZEERA BEGUM W/O.SHAIK SHOUKAT ALI.

(Ro.No.2745344-3ads)

★ I, PRIYANSH S/o. PRAVEEN KUMAR, R/o. 4-4-899 to 901, Shetrunjay Residency, Sultan Bazar, Nampally, HYD-95. Change My Name: PRIYANSH JAIN, S/o. PRAVEEN KUMAR KOTHARI.

(Ro.No.2745343)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ఎమ్మెల్యే చొరవతో ఫలించిన స్థల వివాదం

ఎమ్మెల్యేను శాలువాతో సత్కరిస్తున్న కాలనీవాసులు

నిజాంపేట్, అక్టోబర్18 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్‌లోని కేటీఆర్ కాలనీవాసులు మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో నిజాంపేట్ 11వ డివిజన్ కేటీఆర్ కాలనీ సర్వేనెంబర్ 270లోని 1.23 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడంతో ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆశ్రయించామన్నారు. ఈ సమస్య ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు కలెక్టర్‌గారితో మాట్లాడి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హమీ ఇచ్చారు. కాగా గత కొన్నేళ్ళుగా న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి చొరవ చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలంలో మోడల్ పార్కు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మతేజ, వేమూరి నాగరాజు, సుధీర్‌వర్మ, రాఘవరావు, క్రాంతి, చైతు, ప్రవీణ్, దశరథ్, సతీష్‌నాయుడు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా తెల్లపల్లి మండలం మంగలపురం గ్రామానికి చెందిన ప్రసాదరావు కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్2 సాయిరాం రెసిడెన్సీలో నివాసం ఉంటున్నాడు. ప్రైవేటు ఉద్యోగం చేసి రెండు సంవత్సరాల క్రితం పదవీ విరమణ చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ తీవ్ర మనోవేదనకు లోనయ్యాడు. మంగళవారం ఉదయం కుమారుడు సంపత్‌కుమార్ తన తండ్రి గది తలుపు తట్టినా ఎంతకీ తీయకపోవడంతో బలవంతంగా తలుపులు తీసి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించాడు. దిగ్భ్రాంతికి గురైన సంపత్ పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మంచి భవిష్యత్తు ఉండాలి

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 18, ప్రభాతవార్త : కూకట్‌పల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ బిజెపి సీనియర్ నాయకులు సిహెచ్ హనుమంతరావు మంగళవారం బిజెపిలో చేరనున్న తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమంతరావును శాలువాతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి పార్టీలో చేరుతున్న సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావును అభినందిస్తు భారతీయ జనతా పార్టీలో వడ్డేపల్లి రాజేశ్వరరావుకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్స్‌స్పెక్టర్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ

చాంద్రాయణగుట్ట, అక్టోబరు 18 ప్రభాతవార్త : విద్యార్థులు కొత్త ఆలోచనలతో భవిష్యత్తులో ఉన్నత చదువులతో ముందుకు వెళ్ళాలని ఛత్రినాక ఇన్స్‌స్పెక్టర్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ అన్నారు. మంగళవారం ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ శ్రీ సాయి గ్రామర్ హైస్కూల్, గౌలిపురా మేకలబండలో సరస్వతా అకాడమి స్కూల్‌లో విద్యార్థులకు నేడు సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రోహిత్ రెడ్డి, కె.దుర్గేష్ లింగం గౌడ్, ఎస్సైలు జొహానా, పాండు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిపై దృష్టి పెట్టండి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 18, ప్రభాతవార్త: గుంతలు పడిన రోడ్లతో, ఎక్కడ చూసినా మురుగు నీటి ప్రవాహాలతో హైదరాబాద్ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, ఇప్పటికైనా ప్రభుత్వం నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలుగుదేశం సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం నగర టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అంతర్జాతీయ నగరంగా పేరు గాంచిన మన హైదరాబాదు నేడు సరైన పాలనా విధానాలు లేక, అసమర్ధ, అవినీతి పెరుగుదలతో నగరం రూపురేఖలే మారిపోయాయని ఆరోపించారు. నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఎన్నో ప్రగల్భాలు పలికిన మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ కేవలం శంఖుస్థాపనలకే పరిమితమయ్యారని విమర్శించారు. నగరంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల సముదాయాల నుండి గత కొన్ని సంవత్సరాలుగా పన్నులు వసూలు కావటం లేదని, కోట్లాది రూపాయలు వసూలు చేయలేని స్థితిలో జీహెచ్ఎంసీ ఉందంటే, మున్సిపల్ శాఖా మంత్రి అసమర్ధత అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై చర్చ లేకుండా కారోరేటర్ల జీతభత్యాలు, అధికారుల జీతభత్యాల గురించి చర్చతోనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించటం, అందినంతవరకు జీహెచ్ఎంసీ పేరుతో అప్పులు చేయటం, అధికారుల అలసత్వం వంటి అనేక కారణాలతో హైదరాబాద్ నగరం తన ఉనికిని కోల్పోతోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి రావల్సిన పన్నులపై దృష్టి పెట్టి, జీహెచ్ఎంసీని అప్పుల ఊబి నుండి కాపాడాలని, నగరాభివృద్ధికై శ్రమించే సంస్థగా జీహెచ్ఎంసీని తయారుచేయాలని డిమాండన చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజగౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, రాష్ట్ర కార్యదర్శి నాగు నగేష్, జాకోబ్, కే.జోగింధర్‌సింగ్ పాల్గొన్నారు.

750మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేసిన ఓపెన్ టెక్స్ సాఫ్ట్‌వేర్ కంపనీ ప్రతినిధులు

నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : మణికొండ ప్రాథమిక పాఠశాలలో ఓపెన్ టెక్స్ సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు 750.మంది విద్యార్థులకు స్కూల్ బాగ్‌లు, నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల బిడ్డలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, ఇలాంటి వారికి మనవంతు చేయూతనిస్తే చదువులో మరింత రాణిస్తారని తెలిపారు. ఓపెన్ టెక్స్ సాఫ్ట్‌వేర్ కంపనీ, యూత్‌ఫర్ సేవా ఎన్జీఓ సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున బ్యాగులు, నోటు పుస్తకాలు విద్యార్థులకు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. వీరిలో చాలా మంది విద్యార్థులకు ఉన్నత

రూ. 3 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : మల్కాజిగిరి నియోజకవర్గంలోని డివిజన్లను పూర్తిస్థాయిలో చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్‌టిసి కాలనీ, పిల్లి నర్సింగ్ రావుకాలనీ, షఫీనగర్, జిఎస్ఆర్ గార్డెన్, బృందావన్ కాలనీ, ప్రగతినగర్, చందాబాగ్, వడ్డెర బస్తి, ఎస్‌పి నగర్‌లలో సీసీ రోడ్డు పనులు, సాదుల్లానగర్, గ్రేవీయార్డ్ దగ్గర కంపౌండ్ వాల్ పనులు, భాగ్యాద్రి దగ్గర సీసీ రోడ్డు పనులను రూ. 3 కోట్ల 25 లక్షలతో నిధులతో అభివృద్ధి పనులను అధికారులు, స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీసి రాజు, ఈఈ లక్ష్మణ్, డిఇ మహేష్, ఏఈ మదులత, జలమండలి జీఎం సునీల్ కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, అమీనుద్దీన్, టిఆర్ఎస్ నాయకులు జిఎన్‌వి సతీష్ కుమార్, రాము యాదవ్, భాగ్యనంద్, సత్తయ్య, మంద భాస్కర్, సంతోష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో మహిళలు ముందుండాలి

మహిళలకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఆర్‌పి గీత, కార్పొరేటర్ మమత తదితరులు

సరూర్‌నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో మహిళలు ముందుండాలని మీర్‌పేట్ కార్పొరేషన్ మెప్మా ఆర్‌పి గీత పిలుపునిచ్చారు. కార్పొరేషన్‌లోని 6వడివిజన్ ఆర్ఎన్‌రెడ్డినగర్ కాలనీలో మంగళవారం హరితహారం మొక్కల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె స్థానిక కార్పొరేటర్ మమతతో కలిసి కాలనీ ప్రజలకు జామ, దానిమ్మ, ఉసిరి, గోరింటాకు, నిమ్మ, అల్ల నేరేడు, సీతాఫలం తదితర మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలుష్య నివారణ, ప్రకృతి సమతుల్యతకు దోహదపడే మొక్కలను ప్రతి ఇంట్లో నాటాలని సూచించారు. మహిళలు ముందుకు వచ్చి మొక్కలుతీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా లీడర్ జయ, కార్పొరేషన్ సిబ్బంది రాము, స్థానిక కాలనీ మహిళలు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కమిషనర్‌కు మాతృ వియోగం.. పరామర్శించిన మంత్రి

కమీషనర్ మాతృమూర్తికి నివాళులర్పిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కమీషనర్ల సంఘం అధ్యక్షుడు టి.కృష్ణ మోహన్‌రెడ్డికి మాతృ వియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి టి.పద్మినీదేవి సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి గండిపేట్ సమీపంలోని కమీషనర్ నివాసానికి వెళ్ళి పద్మనీదేవి భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

అనంతరం ఆమె కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రితో పాటు కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్‌రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యెల్చల మమతా సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి తదితరులు కమీషనర్‌ను పరామర్శించారు.

పాత భరత్‌నగర్ సమగ్రాభివృద్ధికి కృషి : కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి

పాత భరత్‌నగర్‌లో డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 18 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లో పాత భరత్‌నగర్ సమగ్రాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పాత భరత్‌నగర్‌లో మున్సిపల్ డిఇ నిఖిల్ రెడ్డి, ఎఇ వసంత, ఇతర అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. భరత్‌నగర్‌లో సమస్యలు మరోసారి పునరావృత్తం కాకుండా అభివృద్ధి చేసేలా తగుచర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో అధునీకరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు రేపాక వెంకటేష్, రేపాక నర్సింగ్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, బచ్చ రామ్, సోమ వెంకటేష్, తహసీన్, తలారి వెంకటేష్, బోరంపేట సురేష్, తలారి విజయ్, తారామతిపేట వెంకటేష్, తలారి అనిల్, గుండ్ల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమంచి చేపట్టిన ఆసుపత్రి ప్రహారీ గోడను తొలగించాలి : బిజెపి నాయకులు

బీజేపీ నాయకులతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

హయత్‌నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : హయత్‌నగర్‌లో ఆర్టీసీడిపోకు వెళ్లే రోడ్డును ఆక్రమించి కృష్ణ వేణి ఆసుపత్రి యజమాని రేకులతో వేసిన ఫెన్సింగ్‌ను వెంటనే తొలగించి అతనిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. డిపో రోడ్డును ఆక్రమించి ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారన్న కాలనీవాసుల సమాచారం మేరకు మంగళవారం వారు బీజేపీ నాయకులతో కలిసి దానిని పరిశీలించారు. రేకుల ఫెన్సింగ్‌ను ఆనుకుని ప్రహారీ నిర్మాణం చేపడుతున్నట్లు నిర్ధారించుకుని అక్కడే భైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే ఆక్రమిత ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలన్నారు. రెండు ఆర్టీసీడిపోలు, 10 కాలనీలకు వెళ్లేదారిలో నిబంధనలను విరుద్ధంగా రోడ్డును ఆక్రమించి ప్రహారీ నిర్మాణం చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక టీఆర్ఎస్ నాయకులు అక్రమ నిర్మాణాలకు మద్దతు పలుకున్నారని మండిపడ్డారు. అధికారులు పనులను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అక్కడకు చేరుకుని జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని వారికి నచ్చజెప్పి ఆందోళనను విరమించచేశారు. కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్,ఉగాది ఎల్లప్ప, గోవిందచారి, ఎర్రవెల్లి సత్యనారాయణ, ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం మనిషి జీవితంలో చాలా ముఖ్యమైనది : డాక్టర్ పి.స్వాతి

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ స్వాతి, చిత్రంలో శ్యాంసుందర్‌రెడ్డి, యశోద తదితరులు

మలక్‌పేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త : శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం మనిషి జీవితంలో చాలా ముఖ్యమైందని ఉస్మానియా యూనివర్సిటీ సైకాలజీ విభాగం హెడ్ డాక్టర్ పి.స్వాతి పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని అనిబిసెంట్ ఉమెన్ కళాశాల సైకాలజీ విభాగం ప్రపంచ మానసిక ఆరోగ్యం వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాన్ని విచ్చేసిన ఆమె మాట్లాడుతూ మన శరీరంలో ఎక్కడైన బాధ కలిగితే మనం దగ్గరలో ఉన్న వైద్యుడి దగ్గరకు వెళ్తామని, అందే మన మనసు బాగా లేకపోతే మానసిక శాస్త్రవేత్త దగ్గరకు వెళ్లడానికి ఆలోచిస్తామన్నారు. ఎందుకంటే మనల్ని ఎవరైనా తప్పుగాఅనుకుంటారేమో అని అనుకుంటామన్నారు. మనం మానసికంగా దేనినైనా తట్టుకుని నిలబడి ఆ సమస్యనుండి బయటకు రావాలన్నారు. ఒక బిలియన్ ప్రజలు మానసిక సమస్యలతో పోరాడుతున్నామని, మానసిక ఒత్తిడి మూలంగా అందరూ మానసిక ఆనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ప్రతి 40 మందిలోఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. మానసిక ఒత్తిడి రోజురోజుకి పెరిగిపోతుందని, ఒకప్పుడు పెద్ద వాళ్లు మాత్రమే ఒత్తిడికి గురయ్యేవారని, ఇప్పుడు చిన్న పిల్లలు కూడా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, వారిబాధను అర్థం చేసుకుని వాళ్లకు మనం ఉన్నామనే భరోసాను ఇస్తే వారి మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వీణ, సైకాలజీ విభాగం అధ్యపకురాలు యశోద, వైస్ ప్రిన్సిపల్ స్నేహ పాల్గొన్నారు.

జగదీష్‌కుమార్ కుటుంబానికి చేయూత : ఎమ్మెల్యే

ప్రమాదవశాత్తు మృతి చెందిన జగదీష్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 18 ప్రభాతవార్త : మునుగోడు ఎన్నికల ప్రచారానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కింద పడి మృతి చెందిన జగదీష్‌కుమార్ కుటుంబానికి చేయూత అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు రామంతాపూర్ ఆర్టీసీ కాలనీకి చెందిన జగదీష్ కుమార్ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితోపాటు, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మునుగాల సతీష్‌కుమార్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, మున్నూరు కాపు సంఘం నేత కొండ దేవయ్య, పుట్టం పురుషోత్తమ్‌రావు,బిజెపి నేత బండారు వెంకట్రామ్, కాంగ్రెస్ పార్టీ నేత పస్పుల ప్రభాకర్‌రెడ్డి, గడ్డం రవికుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం జగదీష్‌కుమార్ చేసిన సేవలు మరులేవనివన్నారు. ఆయన కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ తరపున రూ.పది లక్షలు అందజేస్తున్నామని తెలిపారు. టిఆర్ఎస్ నేత గంధం నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం నుంచి జగదీష్‌కుమార్ కుటంబానికి రూ.5లక్షలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

విఎం హోమ్ గ్రౌండ్‌లో వాకర్స్, నిరుద్యోగుల మధ్య వాగ్వివాదం

వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : సరూర్‌నగర్ డివిజన్ విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ హోమ్ గ్రౌండ్ లో వాకర్స్, నిరుద్యోగుల మధ్య వాగ్వివివాదం మంగళవారం చోటుచేసుకుంది. పోలీస్ ఉద్యోగం కోసం శిక్షణలో ఉన్న నిరుద్యోగులు వ్యాయామం కోసం విఎం హోమ్ మైదానంలో కసరత్తు చేస్తుంటారు. హోమ్ సిబ్బంది సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ లొని వివిధ ప్రాంతాలనుండి శిక్షణ కోసం హాస్టల్‌లో ఉంటూ ఈ మైదానంలో రన్నింగ్, వాకింగ్, వామ్ అప్ చేసుకోవడానికి వి ఎం హోమ్, సరూర్‌నగర్ స్టేడియంలో అనుమతి ఇవ్వాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పోలీస్ శిక్షణతో తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని సీనియర్ సిటిజెన్స్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. చుట్టుపక్కల ఉన్న గ్రౌండ్స్ 24 గంటలో క్లీన్ చేసి వాకర్స్ కొరకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామన్నారు.

సీసీకెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబరు 18 ప్రభాతవార్తః కాలనీ అసోసియేషన్లు స్వంత ఖర్చుతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్‌కాలనీ(ఈస్ట్) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసుకున్న 30 సీసీ కెమెరాలను ఆదివారం ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని, అసాంఘీక కార్యకలాపాలను నివారంచవచ్చన్నారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందన్నారు. కాలనీలో అనుమానాస్పదంగా తిరిగే వారి విషయంలో అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు విఠల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, రాకేష్‌కుమార్, కాలనీవాసులు యాదగిరిచారి, దశరథరెడ్డి, యాదగిరిగౌడ్, యాదగిరిరెడ్డి, జ్యోతిశ్వర్‌గౌడ్, యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడికార్డులు, బెల్టుల వితరణ

హయత్‌నగర్, అక్టోబరు 18 ప్రభాతవార్తః ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 500 మంది విద్యార్థులకు ఆమె గుర్తింపు కార్డులు, బెల్టులను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ దాతలు అందించే సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతాశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతినగర్‌నుంచి బస్సు ప్రారంభం

బస్సును ప్రారంభిస్తున్న కౌన్సిలర్ విద్యావతి విజేందర్‌రెడ్డి తదితరులు

హయత్‌నగర్, అక్టోబరు 18 ప్రభాతవార్తః పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి నాల్గవ వార్డు శాంతినగర్ కాలనీవాసుల సౌకర్యార్థం మంగళవారం కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతినగర్ కాలనీవాసులు బస్సుల కోసం పెద్దఅంబర్‌పేట చౌరస్తాకు రావడం ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. కాలనీవాసుల సమస్యను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులతో మాట్లాడగా వారు కాలనీనుంచి బస్సును నడి పేందుకు అంగీకరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎం రఘు, సూపర్‌వైజర్ జె.డి.రెడ్డి, కాలనీవాసులు రమేష్, భగత్, అమ్రేష్, శ్రావణ్, వెంకట్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల స్థలాన్ని ఆక్రమించే కబ్జాదారులపై వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీపీకి వినతి

కోర్టు తీర్పును ధిక్కరిస్తున్న వైనం - లబ్దిదారులపై పై గతంలో దౌర్జన్యం పోలీస్ కేసు నమోదైనప్పటికీ మారని కబ్జాదారుల తీరు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : ప్రబుత్వ స్థలంలో జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేయగా కొంతమంది కబ్జాదారులు ఆ స్థలాన్ని కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు జర్నలిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్వయంగా రెవెన్యూ అధికారులు జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేసినప్పటికీ సంబంధం లేని వ్యక్తులు ఆ స్థలంలోకి చొరబడి జర్నలిస్టులపై దాడికి సైతం కొనుకుంటున్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా పలువురుపై కేసు నమోదు అయినప్పటికీ కబ్జాదారులు మాత్రం మళ్లీ జర్నలిస్టులపై పంజా విసురుతున్నారు. అబ్దుల్లాపూర్ మెట్ రెవెన్యూ మండల పరిధిలోని మునగనూరు గ్రామంలో ఉన్న సర్వేనంబర్ 38/1లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో నిర్మించిన ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంరెడ్డికి మంగళవారం జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. ఎల్‌బినగర్,మలక్‌పేట, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు సంబంధించిన వర్కింగ్ జర్నలిస్టులకు అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని మునగనూరు సర్వే నంబర్ 38/1లోని స్థలంలో 2009 సంవత్సరంలో 170 ఇళ్ల పట్టాలను ప్రబుత్వ వీకర్ సెక్షన్ కింద మంజూరు చేసి పట్టాలను కూడా ఇచ్చింది. అట్టి స్థలంలో జర్నలిస్టులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. రెవిన్యూ నిబంధనలను అతిక్రమించిభూమిని క్రయవిక్రయాలు చేస్తుండడంతో సదరు స్థలాన్ని రెవిన్యూ అధికారులు పీఓటీ యాక్ట్ కింద ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని జర్నలిస్టులకు కేటాయించి పట్టాలను పంపిణీ చేశారు. మాకు కేటాయించిన స్థలంలో వెంటనే ఇళ్ల నిర్మాణాలుకూడా చేపట్టడం జరిగిందని జర్నలిస్టులు ఫిర్యాదులో పేర్కొన్నారు. న్యాయస్థానం నిబంధనల మేరకు జనవరి 2019లో జాయింట్‌కలెక్టర్ ఇచ్చిన ఫైనల్ ఉత్తర్వుల ఆధారంగా మేము తిరిగి మా స్థలంలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించాం. 2019 ఆగస్టు 16,17వ తేదీన జూపల్లి సారాబాయ్, బొడ్డుపల్లి రాజు, బొడ్డుపల్లి అశోక్, ఊపల్లి రాధమ్మ, దుబ్బాక రాములమ్మ తమ మనుషులతో మా స్థలాల్లోకి అక్రమంగా చొరబడి మా ఇళ్లను, తుది దశలో ఉన్న ఇతర ఇళ్ల నిర్మాణాలను కూల్చివేశారు. అక్కడికి వెళ్లిన మాతోటి జర్నలిస్టులను అసభ్యకర పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. వెంటనే తాము హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసాము. పలువురిపై కేసు కూడా నమోదైంది. తిరిగి ఈనెల 15వ తేదీన మా స్థలంలోకి చొరబడి నిబంధనలకు విరుద్ధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మా స్థలంలో చదును చేశారు. మాకు కేటాయించిన స్థలంలోకి న్యాయస్థానం తీర్పును అతిక్రమిస్తూ చొరబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో మేకల సత్యనారాయణ, తగరం సత్యనారాయణ, చిత్రం సైదులు, కటకం సుభాష్, చంద్రశేఖర్, దీన్‌దయాల్, శ్రీనివాస్‌రావు, కృష్ణారెడ్డి, దుబ్బాక యాదయ్య,చండీశ్వర్, జగన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ వెంకన్న, రవి, చెరుకు వెంకట్ స్వామి, రాజశేఖర్, గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్, నర్రే రమేష్ కుమార్, భక్తవత్సలం, మల్లేష్, ముత్యాలు, సాగర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ పురుషోత్తంరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి : కార్పొరేటర్ రాధ

మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

ఎల్.బి.నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : ఆర్.కె.పురం డివిజన్ హరిపురి కాలనీ రోడ్ నెంబర్-3లో రోడ్డుమీద ఉన్న క్యాచ్ పిట్ వర్షాలకు కూలిపోయింది. దీంతో కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డికి సమాచారం తెలియడంతో మరమ్మతు పనులు మొదలు పెట్టలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడి నుంచి ప్రయాణిస్తున్న వాహనదారులకి, పాదాచారులకి ఇబ్బంది కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత లోపించకుండా అధికారులు దగ్గర ఉండి చూసుకోవాలి కార్పొరేటర్ సూచించారు.

మునుగోడులో కాంగ్రెస్ పార్టీ నేతల విస్తృత ప్రచారం

మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 18 ప్రభాతవార్త : మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తికి మద్దతుగా ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యలో పలువురు పార్టీ నేతలు విస్తృతప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపే లక్ష్యంగా పార్టీ టిపిసిసి ప్రతినిధి తౌఫిక్, బోరంపేట కృష్ణ, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అకారపు అరణ్‌కుమార్ తదితరులతో కలిసి ఆయన ప్రచారం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటి లింగోజిగూడలో పార్టీ కోసం ప్రచారం చేసినట్లు తెలిపారు. మునుగోడులో పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కొమ్ము లక్ష్మయ్య, ఉదరి బుచ్చయ్య, చిన్న బుచ్చయ్య, పిల్ల బుచ్చయ్య, లింగస్వామి, బందమీది వెంకటేష్, ముత్యాల మహేష్, దయాకర్‌రెడ్డి, ఎల్లయ్య, శంకర్; ఉప్పల్ కాంగ్రెస్ నేతలు లింగంపల్లి రామకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి,జిత్తు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఖాయం : మేయర్

మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి, శ్రీలతరెడ్డి, బన్నాల గీత తదితరులు

ఉప్పల్, అక్టోబరు 18 ప్రభాతవార్త : మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఖాయమని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం డిప్యూటి మేయర్ శ్రీలతరెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ తదితరులతో కలిసి మునుగోడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, టిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కె.జగన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో టిఆర్ఎస్సే

మునుగోడులో ప్రచారంలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు

తుర్కయాంజాల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ విజయబావుటా ఎగరేయడం ఖాయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ అజిలాపూర్, యరగండ్లపల్లిలో టీఆర్ఎస్ నిర్వహించిన రోడ్‌షోలో ఇబ్రహీంపట్నం నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడద